بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 05.06.2015 (Telugu)

**విశ్వాస, ఆచరణ పరంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను సిద్ధము చేయదలచి విధముగా మనము సిద్ధము కావలెను. మన పృథ్వీ కూడ క్రొత్తగా కావలెను. మన ఆకాశము కూడ క్రొత్తగా కావలెను. నూతన పృథ్వీ, నూతన ఆకాశము సిద్ధము చేయుటలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు మనము సహాయకులు కావచ్చును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 05.06.2015 తేదీన ఫ్రంక్‌ఫర్ట్ - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు జమాఅతె అహ్మదియ్య జర్మని జల్స సాలానా (వార్షిక సభ) ప్రారంభమగుచున్నది. ప్రపంచములోని అధిక దేశములలో జమాఅత్ ఏర్పాటైన చోట ఈ సభల నిర్వహన జమాఅతె అహ్మదియ్య కార్యక్రమములో ఒక ముఖ్యమైన భాగము. ఒకప్పుడు వార్షిక సభలో పాల్గొనుటకు వచ్చుటకు భారత దేశ అహ్మదీయులు కూడ ఖాదియాన్ సభకు రావడానికి కిరాయిల మొ॥ ఖర్చుల వలన చాలా కష్టపడడమే కాక కొందరికి అసాధ్యమయ్యేది. అందుకే సంవత్సరం పొడవునా వార్షిక సభ ఖర్చులకు కొంత ప్రోగు చేసుకోవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌నకు పిలుపునిచ్చిరి. కాని నేడు మనము చూచినచో అభివృద్ధి చెందిన దేశములలో జమాఅత్ పెరిగిన చోట ఈ సభలు నిర్వహించబడుచున్నవి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇందులో పాల్గొనువారి వాహనముల, కార్ల సంఖ్య అధికమైనందున పార్కింగ్ కొరకు యాజమాన్యము ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసి వచ్చుచున్నది. తమ తాత ముత్తాతలు సభలలో కష్టపడి, బాధలను భరించి పాల్గొనిన వారు మీలో చాలా మంది యున్నారు కావచ్చును. ప్రతి సంవత్సరం సభలో పాల్గొను ఆశ, కోరిక యున్నను వారు పాల్గొనలేక పోయిరి. ఇన్ని సౌకర్యములు లభించిన తర్వాత, ఇన్ని వసతులు ఏర్పడిన తర్వాత, ప్రయాణ సౌకర్యములు, అనుగ్రహములు మీకు లభించినందున అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుటకు, విశ్వాసమును అధికము చేయుటకు కారణమైనదా అని మీలో ఎవరైనా ఎప్పుడైనా ఆలోచించినారా ? మన పెద్దల విశ్వాసము ఎంత యొండెనో, అల్లాహ్ తఆలాతో వారికి గల సంబంధ ప్రమాణమునకు మనము చేరినామా? ఆ కాలములో కొందరు సజ్జనులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలమును పొందినను, వారిని విశ్వసించినను, కోరిక కలిగియున్నను ఆర్థిక అవరోధముల వలన ప్రయాణించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వద్దకు చేరుకోలేక పోయిరి. కాని ఏ దేశముల సభలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక దాసుడు, ఖలీఫా పాల్గొంటున్నాడో దానిలో పాల్గొనుటకు ఇతర దేశముల నుండి ఖర్చు చేసి ప్రజలు పాల్గొంటున్నారు. అటువంటి వారు నా ముందు కూడ అనేకులు కూర్చున్నారు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇంకా విశ్వసించని వ్యక్తులు కూడ సత్యమును తెలుసుకోనుటకు ఇతర దేశముల నుండి పాల్గొంటున్నారు. అల్లాహ్ తఆలా ఆ పరిస్థితులను మార్చి వేసెను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సందేశము ప్రపంచమంతటా అతి వేగముగా వ్యాపించుచున్నందున ఇది ఒక వైపు సంతోషించదగ్గ విషయము. మరో వైపు ఆ సజ్జనుల సంతానము తమ ఆత్మ పరిశీలన చేసుకొనుట వైపు దృష్టి సారించును. మనము అల్లాహ్‌తో మన సంబంధము, మన విశ్వాసము,

అల్లాహ్ తఆలా ఆజ్ఞలను పాటించుట విషయములో ఎంత వరకు చేరినామని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మన కుటుంబములలో మన పూర్వీకుల సత్కార్య ప్రమాణములను పోల్చుకొనినచో క్షీణత కలుగుచున్నచో మనది కలత చెందవలసిన స్థితి. మనము ప్రాపంచికమును సంపాదించుచున్నాము, ధార్మిక భాగము ఖాళీ అగుచున్నది. ఇటువంటి పరిస్థితులలో ఒకప్పుడు మానవుడు ప్రాపంచిక విషయములలో నిమగ్నమైనందున అల్లాహ్ తఆలాతో సంబంధము పూర్తిగా తెగిపోవును. తద్వారా అల్లాహ్ తాలా దృష్టిలో హీనునిగా మారి, షైతాన్ ఒడిలో పడిపోవును. ఇటువంటి వారు సభకు రావడం కేవలము ఆచారముగా మారును.

సభలో పాల్గొనడంతో మన బలహీనతల వైపు మన దృష్టి కలిగి మనలో విప్లవము ఏర్పడుటకు మనలోని ప్రతి ఒక్కరు కృషి చేయవలెను. అల్లాహ్‌కు కృతజ్ఞులుగా మనము మారునట్లు చేయవలెను. మనము లేదా మన సంతానము ఎన్నడు అల్లాహ్ ప్రకోపమునకు గురి కాకుండా మనము సదా దుఆ చేయవలెను. మనము మన పూర్వీకుల దుఆ, ఆశయముల వారసులు కావలెను. అల్లాహ్ కృపానుసారము జమాఅత్‌నకు లభించుచున్న విశాలత, జమాఅత్ ప్రపంచ అంచులకు వ్యాపించుచున్నది. అల్లాహ్ తాలా ప్రజల హృదయాలను తెరిచి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో ప్రవేశించు అనుగ్రహము ప్రజలకు ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమర నుండి కల్పించుచున్నాడు. తమ విశ్వాసమును కాంతివంతము చేయుటకు జమాఅత్‌లో చేరుచున్న ప్రజలు, అల్లాహ్ తాలాతో తమ బంధమును దృఢపరచుకొనదలచిన వారు ఈ సభలలో పాల్గొను ఉద్ధేశమును కూడ పూర్తి చేయువారు కావలెను. అల్లాహ్ వారి హృదయమును మరింత తెరుచుగాక! సభల నిర్వహన ఉద్ధేశముల పట్ల తమ శ్రద్ధ కలిగించవలెను. అనగా అల్లాహ్‌తో సంబంధము, తమ జీవితమును అల్లాహ్ ఆదేశానుసారము చేయవలెను. తమ సోదరుల హక్కులను చెల్లించు వైపు దృష్టి కలుగవలెను, అల్లాహ్ సందేశమును ప్రపంచములో వ్యాపించుటకు కృషి. ఈ విషయములన్నియు తమ స్థితులను అల్లాహ్ తఆలా ఆజ్ఞల మేరకు చేయుటకు ఒక త్యాగమును కోరును.

ఈ సభ ప్రాపంచిక జాతర కాదు, ప్రాపంచిక ఉద్ధేశములను పొందు కారణము అంతకన్నా కాదు. ఇక్కడికి వచ్చే వారు ఒకటి దైవ స్మరణ వైపు శ్రద్ధ కలిగియుండవలెను. అల్లాహ్ తఆలాతో సంబంధమును పెంచుకొనుటకు, అతని శుభములను పొందుటకు ఇది తప్పనిసరి. రెండవది మనము ఈ సత్కార్యములను పొందువారు, వాటిని ఆచరించు వారము కావలెను. అనంతరం అల్లాహ్ ఆదేశించిన వాటిని శాశ్వతముగా మన జీవిత భాగములుగా చేసుకొనువారము కావలెను. దైవ స్మరణ గురించి నేను చెప్పదలచిన మరో విషయమేమనగా సభలలో కూర్చొని దైవస్మరణ చేయు వారు వ్యక్తిగతంగా చేయుచున్నను అది జమాఅత్ స్థాయి కలిగియుండును. అనగా ఒక వైపు మానవునికి వ్యక్తిగతంగా లబ్ది కలుగును మరో వైపు జమాఅత్ పరంగా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహములను పొందుటకు కారణమగును.

కనుక ప్రతి పాల్గొను వ్యక్తి తమ ఈ రోజులను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు సూచించిన, మనతో ఆశించిన విధముగా గడపవలెను. అల్లాహ్ తఆలాతో తమ బంధమును దృఢపరచుకొనుము. అటులనే తమ హృదయములను దైవ ప్రాణుల ప్రేమతో పూరించుము. తమ సోదరుల భావములను, మనోభావాలను గౌరవించుము. ఎవరిలోనైనా ద్వేషములు యున్నను ఇక్కడికి సభకు వచ్చిన తర్వాత వాటిని దూరము చేసుకొనుటకు ప్రయత్నించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఈ ప్రపంచము కొద్ది రోజులది. తుదకు నాశనమయ్యే స్థానమిది. లోపల లోలపనే దీని వినాశన సామాగ్రి గలదు. అది తన పని తాను చేసుకుపోతున్నది. కాని తెలియదు. అందుకే దైవమును గుర్తించు వైపు త్వరగా పాదములు కదుపవలెను. దేవున్ని గుర్తించిన వానికే అతని రుచి లభించును. అతని వైపు సత్యము, స్వచ్ఛతతో అడుగిడని వారి దుఆలు స్పష్టముగా ఆమోదించబడవు. ఏదేని అంధకార భాగము అతని వెంట యుండునే యుండును. అల్లాహ్ తఆలా వైపు కొద్దిగా కదిలినా అతడు అంత కంటే ఎక్కువ వేగముతో మీ వైపు వచ్చును. కాని మొదట మీ వైపు నుండి కదలిక అనివార్యము.

కొందరిట్లు ఫిర్యాదు చేయుదురు. మేము పుణ్యములన్నిటిని చేసినాము. నమాజులు చదివినాము, ఉపవాసములు కూడ యున్నాము. దాన, ధర్మములు కూడ చేసినాము, ధ్యానము కూడ చేసినాము, కాని మకేమి

లభించలేదు. ఇటువంటి వారు శాశ్వత దురదృష్టులుగా యుందురు. వారు దైవ పోషణను విశ్వసించరు. వారు కర్మలన్నిటిని అల్లాహ్ కొరకు కూడ చేసియుండరు. అల్లాహ్ కొరకు చేయబడిన కర్మ వృధా అయ్యే అవకాశమే లేదు. దాని ఫలితము అల్లాహ్ తఆలా ఈ జీవితములోనే తప్పక ఇచ్చును. అల్లాహ్ తఆలాతో సంబంధమే ఏర్పడుటకు మనము స్వచ్ఛందంగా అతన్ని ఆరాధించవలెను, అతని ఆదేశములను పాటించవలెను. మన కార్యము దైవప్రీతి కొరకు అయినచో మనము అతని శుభములను పొందేవారమగుదుము.

మనము వారి బైఅత్‌లో చేరి కూడ ఈ విషయముల వైపు దృష్టి సారించనిచో మనము మన కర్తవ్యములను నిర్వర్తించడం లేదు. తమను విశ్వసించువారిలో విప్లవము సృష్టించుటకు సందేశహరులు వత్తురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశము సిద్ధము చేసినట్లు అల్లాహ్ వారికి సత్యస్వప్నములో చూపించెను. అనంతరం రండి! మానవున్ని పుట్టించుదామని వారనిరి. వారు తమను విశ్వసించేవారిలో పుట్టించవలసిన విప్లవమే ఈ క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును సిద్ధము చేయుట. క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును అందరిని మించి, సంపూర్ణముగా బహిర్గతపరచుట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో మనకు కనిపించును. వారే విధముగా క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును పుట్టించినారనగా శత్రువులను కూడ దైవ ఏకత్వముపై నిలిపిరి. విగ్రహములను ఆరాధించేవారు, ఒక్క దేవున్ని నిరాకరించే వారు **అహద్, అహద్** అంటూ అన్ని రకాల హింసలను భరించిరి. దైవ ఏకత్వ స్థాపన కొరకు తమ ప్రాణములను కోల్పోయిరి, కాని దైవ ఏకత్వమును వీడలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టించిన మార్పు ఇది. ఇంకా స్త్రీ జాతికి హక్కులు ఇప్పించిరి, ఆమె గౌరవమును స్థాపించిరి, సమాజములో ఆమెకొక స్థాయి కల్పించిరి, సమాజములో ఎటువంటి స్థాయి లేని చోటనే కాక నేటికి కూడ ఇదెంతో గొప్ప విషయము.

పశువుల కంటే హీనమైన వ్యక్తులను మానవులుగా చేసిరి, అనంతరం వారిని విద్యావంతులైన మానవులుగా చేసిరి, అనంతరం దైవమానవులుగా చేసిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో బహిర్గతమైన ఇదొక గొప్ప మహిమ. ఆ దైవ మానవులు ప్రతి కార్యము అల్లాహ్ ప్రీతి ప్రకారము చేయడం ప్రారంభించిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం రాకతో ఇవే క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశములు సిద్ధమైనవి. ఈ కాలములో క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును సృష్టించమని వారి నిజమైన దాసున్ని అల్లాహ్ తఆలా పంపెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ముస్లిముల పరిస్థితులు యున్నట్లే లేదా ఆధ్యాత్మిక, ప్రవర్తనల స్థితి ఇప్పటికి యున్నదా? లేదు, వారి అవతరణ కంటే ముందటి మూర్ఖత్వ స్థితి ఇక్కడ నూతనంగా ఏర్పడినది. అందుకే అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్‌ను పంపెను. ఒకప్పుడు ముస్లిములు దైవ ఏకత్వము కొరకు ప్రాణాలర్పించిరి, అన్ని రకాల త్యాగములు చేసిరి. ఇస్లాంను వ్యాపింపజేసిరి, ప్రపంచములో ఒక స్పష్టమైన మార్పు ఏర్పడెను. కానిప్పుడు ముస్లిములు దైవ ఏకత్వము బదులు సమాధులకు సాష్టాంగములు చేయుచున్నారు. మృతులతో కోరికలు కోరుచున్నారు. అన్యారాధనలో మునిగియున్నారు. **లాఇలాహ ఇల్లల్లాహ్** ఇప్పటికి యున్నది. కాని అదిప్పుడు ఎలాంటి మార్పును సృష్టిండం లేదు. ఎందుకనగా దీనిని ఎరిగిన లేదా దీనిని విశ్వసించినవారు దీని అర్థము, భావమును ఎరుగరు. వారు పేరుకే ముస్లిములుగా యున్నారు. నిస్సందేహంగా కొందరు ఐదు పూటలు బాహ్య రూపంలో ప్రార్థన చేయువారున్నారు. నమాజ్, అజాన్‌లో దైవ ఏకత్వమును చాటెదరు. కాని కర్మలు అన్యారాధనతో కూడినవి.

ఒక క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును సృష్టించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ అనివార్యమయ్యెను. వారొక విప్లవము కూడ సృష్టించి చూపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ విధముగా క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును సృష్టించినారని నిరూపించుటకు మన వ్యక్తిత్వమే అతి పెద్ద నిదర్శము కావలెను. దైవ ఏకత్వ స్థాపన మన మొదటి ప్రాధాన్యముగా యుండవలెను. అల్లాహ్ తఆలాతో సంబంధమే ఏర్పరచుకొనుటకు మనము ప్రయత్నించవలెను. మనము కేవలము విశ్వాసపరంగా మాత్రమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారము కాకుండా ఆచరణ మార్పులు కూడ మనలో కనిపించవలెను. విశ్వాసుని హృదయము పృథ్వీ వలె నుండునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ప్రవచించిరి. తమ హృదయములను విశ్వాసరంగానే కాక ఆచరణపరంగాను ప్రయోజనకరముగా చేయవలెను.

అల్లాహ్ తాలా మనపై ఉపకారము చేసినందునే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించినాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా ద్వారా మన కర్మలను సత్కార్యములుగా అల్లాహ్ తఆలా మార్చుదలచెను. మన హస్తములతో పృథ్వీని చిక్కదిద్దదలచెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తఆలా మనకు తెలిపిన పద్ధతులను ఆచరించుట మన కర్తవ్యము. మనము నిజముగనే ఈ పనిని చేయుచున్నామా అని ఇప్పుడు గమనించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ప్రణాళికలు చేయుచు దుఆను విస్మరించడమే కాక ప్రాపంచిక ప్రణాళిక ఎంత వరకు పెరిగినవనగా ప్రణాళికలను దైవముగా మార్చుకున్నారు. దుఆతో ఎగతాళి చేయబడును, దీనిని ఒక వృధా వస్తువుగా పరిగణింతురు. ప్రపంచములో వ్యాపించుచున్న ఇదొక భయంకర విషము. కాని అల్లాహ్ ఈ విషమును దూరము చేయదలచెను. ప్రపంచమునకు దైవ జ్ఞానము తెలియుటకు, దుఆ వాస్తవికత, దాని ప్రభావము తెలియుటకు అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించెను.

కనుక ఈ ఉద్దేశమును ప్రతి అహ్మది తన ముందుంచుకోవలెను. ముందుంచుకొంటూ తమ దైవ సంబంధమును పెంచుకోవలసిన అవసరమున్నది. ఈ కాలము కూడ ఆధ్యాత్మిక యుద్ధమునకు సంబంధించినది. షైతాన్‌తో యుద్ధము చేయవలెను, షైతాన్ తన సర్వ ఆయుధములను, ఎత్తుగడలను తీసుకొని ఇస్లాం కోటపై దాడి చేయుచున్నది. ఇస్లాంను ఓడించదలచెను. ఈ అంతిమ యుద్ధములో షైతాన్‌ను అల్లాహ్ తఆలా ఓడించదలచెను.

కనుక ఈ ఆధ్యాత్మిక యుద్ధము కొరకు ప్రతి అహ్మది కృషి చేయవలెను. ముందడుగు వేయవలసిన అవసరమున్నది. మనము మన ఆధ్యాత్మికత కొరకు క్రొత్త పృథ్వీ, క్రొత్త ఆకాశమును సృష్టించనంత వరకు ఇది సాధ్యము కాదు. షైతాన్‌ను ఓడించుటకు ఈ సంస్థను స్థాపించెనని వారనిరి. కనుక ఆధ్యాత్మికతలో ప్రగతి చెందిన షైతాన్‌తో పోటీ పడవలసిన బాధ్యత ప్రతి విశ్వసించువారిపై గలదు. ప్రజా హక్కుల ప్రమాణములను పొందు వైపు శ్రద్ధ కలిగించిరి. శ్రద్ధ కలిగించు వారిట్లనిరి. గుర్తుంచుకొనుము. దేవుని ఆజ్ఞలు రెండు గలవు. అతనితో ఎవరిని అల్లాహ్ ఉనికిలో, లక్షణములలో కూడ చేర్చకపోవడం ఒకటి. ప్రజా జాతితో సానుభూతి రెండవది. ఉపకారమనగా తమ సోదరులతో, బంధువులతోనే కాదు, దైవ ప్రాణులలోని ప్రతి ఒక్క మానవునితో. అతడు హిందువు లేదా క్రైస్తవుడని భావించకుము. నేను సత్యముగా తెలుపుచున్నాను అల్లాహ్ తాలా మీ న్యాయమును తన చేతిలో తీసుకొనెను. మీరు స్వయముగా చేయాలని అతడు కోరలేదు. (అనగా తమకు బదులుగా స్వయముగా తీసుకొనుటకు ప్రయత్నించుట) ఎంత వరకు మృదువు, విధేయత, వినమ్రత పాటింతురో అంతే అల్లాహ్ సంతోషపడును. తమ శత్రువులను మీరు అల్లాహ్‌కు అప్పగించుము.

మనము మన హక్కులన్నిటిని చెల్లించు వారమగుదుము గాక! విశ్వాస, ఆచరణ పరంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను సిద్ధము చేయదలచిన విధముగా మనము సిద్ధము కావలెను. మన పృథ్వీ కూడ క్రొత్తగా కావలెను. మన ఆకాశము కూడ క్రొత్తగా కావలెను. నూతన పృథ్వీ, నూతన ఆకాశము సిద్ధము చేయుటలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు మనము సహాయకులు కావచ్చును. అల్లాహ్ తఆలా ఈ సభను కూడ అన్ని విధాలా శుభదాయకము చేయుగాక! ఇక్కడికి వచ్చేవారు అనన్య శుభములను పొందువారగుదురుగాక! సభ కార్యక్రమములను మీరు శ్రద్ధగా విని, తమ జీవిత భాగములుగా చేసుకొనుటకు ప్రయత్నించుము. ప్రతి ఉపన్యాసము, ప్రతి కార్యక్రమము చాలా మంచిగా యుండును. అల్లాహ్ అందరికి ఈ అనుగ్రహమివ్వుగాక! (ఆమీన్)

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**